





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 10, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## ఏ మతస్తులైనా సంఘ్‌లో చేరవచ్చు..

::: ఆర్ఎస్ఎస్ అధినేత భాగవత్

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం

జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు

కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా

పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా

(మిగతా 2వ పేజీలో)



## ఆరు హామీల పేరుతో కాంగ్రెస్ మోసం: కేటీఆర్

'జూబ్లీహిల్స్ తీర్పే కాంగ్రెస్ పతనానికి ఆరంభం'

'రేవంత్ పాలన చిల్లర రాజకీయాలకు నిదర్శనం'

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు పాఠం నేర్పండి: కేటీఆర్

హైదరాబాద్: ఓట్ల కోసం తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతను ఘన విజయం సాధింపజేస్తే, అది ప్రజలతో దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి ఆరంభమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. "జూబ్లీహిల్స్ ప్రజలు ఇవ్వబోయే తీర్పే రేవంత్ రెడ్డి పదవిలో మూడేళ్లు కొనసాగుతారా, లేక మూడు నెలల్లోనే కిందికి దిగుతారా అనే సమాధానం ఇస్తుంది," అని కేటీఆర్ అన్నారు. "రేవంత్ రెడ్డి విధానం చూసి

(మిగతా 2వ పేజీలో)



## సమావేశానికి ఆలస్యం..

## 10 పుష్-అప్‌లు తీసిన రాహుల్ గాంధీ

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ శిక్షణా శిబిరానికి ఆలస్యంగా వచ్చిన రాహుల్ గాంధీ

నిబంధనల ప్రకారం శిక్షగా 10 పుష్-అప్‌లు తీయాలన్న ఇన్‌ఛార్జ్

వెంటనే అంగీకరించి పుష్-అప్‌లు తీసిన రాహుల్

ఆయన్ను అనుసరించిన ఇతర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఓ సరదా శిక్ష

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... మూతపడిన మద్యం దుకాణాలు

అమల్లోకి వచ్చిన 144 సెక్షన్, కట్టుదిట్టమైన భద్రత

పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడటంపై నిషేధం

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ

నవంబర్ 14న కౌంటింగ్ రోజు కూడా వైన్ షాపుల మూసివేత



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 11) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నుంచే కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో, అధికారులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని

(మిగతా 2వ పేజీలో)

## ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట.. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల బీమా: సీఎం చంద్రబాబు


గుంటూరు జిల్లాలో శంకర కంటి ఆసుపత్రి నూతన కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం

ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్న చంద్రబాబు

శంకర ఆసుపత్రి నిస్వార్థ సేవలను మనస్ఫూర్తిగా అభినందించిన ముఖ్యమంత్రి

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తామని వెల్లడి

సేవ చేసే సంస్థలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ



అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి తమ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదలకు సేవ చేసే ప్రతి సంస్థకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా పెదకాకానిలోని శంకర కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా శంకర కంటి ఆసుపత్రి పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం అభినందనీయమన్నారు. "మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో కంచి పీఠం దేశవ్యాప్తంగా ఆసుపత్రులు స్థాపించి అద్భుతమైన సేవలు అందిస్తోంది. 50 ఏళ్లలో 10 రాష్ట్రాల్లో 14 కంటి ఆసుపత్రులు నిర్మించి, ఇప్పటివరకు 30 లక్షల మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం సాధారణ విషయం కాదు" అని ప్రశంసించారు. గుంటూరులో 2003 నుంచి సేవలందిస్తున్న ఈ ఆసుపత్రి ద్వారా 4 లక్షలకు పైగా ఉచిత సర్జరీలు జరిగాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని చంద్రబాబు వెల్లడించారు. "ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు. అందుకే వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకువస్తున్నాం. దీని కింద ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు అందిస్తాం. ప్రతి వ్యక్తికి రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా ఉంటుంది" అని ప్రకటించారు. టాటా సంస్థ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, 5 కోట్ల మంది ప్రజల హెల్త్ రికార్డులను ఆన్‌లైన్‌లో భద్రపరుస్తామని వివరించారు. ఆది శంకరాచార్యుల ఆకాంక్షలకు అనుగుణంగా పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. శంకర ఫౌండేషన్ త్వరలో జరుపుకోనున్న స్వర్ణోత్సవ కార్యక్రమానికి తాను తప్పకుండా హాజరవుతానని తెలిపారు. "ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోంది. సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చిన శంకర 'ఐ' ఆసుపత్రి... 1977లో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించింది.



## కేసీఆర్ అడుగుజాడల్లోనే రేవంత్

ఇళ్లు ఇస్తామని చెబుతూ ప్రజలను మోసం చేసే పద్ధతిని కొనసాగిస్తున్న సీఎం రేవంత్

జూబ్లీహిల్స్‌లో మజ్లిస్ నాయకుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. "కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని మోసం చేసింది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు పేరుతో అదే మోసం చేస్తున్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం ఈ ఇద్దరికీ అలవాటైపోయింది," అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి ఎందుకు జరగలేదని ప్రశ్నించిన కిషన్‌రెడ్డి, "గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికా రంలో ఉండి కూడా ఈ ప్రాంతం వెనుక బాటులోనే ఉండిపోయింది. ఈ దుస్థితికి కారణం వారి నిర్లక్ష్యమే" అని అన్నారు. మజ్లిస్ నాయ కులు, కార్పొరేటర్లు దౌర్జన్యాలు కొనసాగిస్తు న్నారని, వీరి ఆధిపత్యం పెరిగిపోతుందని ఆయన హెచ్చరించారు. "మన పిల్లలు, మన ప్రాంతం రక్షించుకోవాలంటే బీజేపీని గెలిపించడమే మార్గం" అని

(మిగతా 2వ పేజీలో)

## ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు.. ట్రంప్ సంచలన ప్రకటన




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడైన టారిఫ్ విధానాన్ని సమర్థించుకుంటూ సంచలన ప్రకటన చేశారు. తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "టారిఫ్‌లను వ్యతిరేకించేవాళ్లు మూరు?లు!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.



## న్యాయం అందరికీ దక్కే హక్కు..

::: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్



## పాత ఫైళ్ల అమ్మకంతో కేంద్రానికి రూ.800 కోట్లు

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం.

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బీహెచ్ఈఎల్ ప్రభుత్వ కాలేజీ ఆవరణలో తెలంగాణ శ్రీ వాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక వారు మరియు బీహెచ్ఈఎల్ ఓబీసీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద గోకుల్ కల్చరల్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం మరియు వివిధ సామజిక వర్గాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టీజి భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. చెట్ల నీడలో భోజనం చేయడం ద్వారా ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తు చేసుకుంటామని అన్నారు. బంధువులు, స్నేహితులు సంఘ సభ్యుల మధ్య ఐక్యత సంతోషాన్ని పెంపొందించుకుంటామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అలాగే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే గొప్ప సాంప్రదాయం కలిగిన పండుగ కార్తీక మాస వనభోజనాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజీరా గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల యోగానంద్, సురేష్ కుమార్ యాదవ్, సీనియర్




నాయకులు రఘునాథ్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నటరాజ్, మల్లేష్, శ్రీనివాస్, సత్యం, వినయ్, పలువురు ప్రముఖులు, తెలంగాణ శ్రీ వాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక మరియు గోకుల్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ బిహెచ్ఇఎల్ యాదవ సంఘం సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టంగటూరు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బద్దం మాణిక్య రెడ్డి

శంకర్‌పల్లి: నవంబర్ 09: వార్త మిర్రర్:శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగటూరు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బద్దం మాణిక్య రెడ్డిని పార్టీ కార్యకర్తలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నారెగూడెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నీరటి వెంకటేష్, కోశాధికారిగా తంగడపల్లి శ్రీరామ్, జాయింట్ సెక్రటరీగా ఎలిమెల నరహరి నియమితులయ్యారు. గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడిగా బద్దం శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శేరిగూడ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నీరటి మల్లికార్జున్, కోశాధికారిగా రంగయ్యగారి పూర్ణచందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా ఈరగల్ల జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా సురేందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నంకరాజు, ఉపాధ్యక్షుడిగా నీరటి మహేందర్ లను ఎన్నుకున్నారు. మైనార్టీ అధ్యక్షుడిగా అవేజ్, సోషల్ మీడియా ప్రచార కార్యకర్తగా బద్దం వికాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, మల్లప్ప, నర్సింలు, గోపాల్, నర్సింలు, మల్లారెడ్డి, సంగప్ప, ప్రభు, రాంరెడ్డి, సత్తయ్య గౌడ్, కావలి మహి, బలవంత్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీశైలం, గోపాల్, కిష్టయ్య, కాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి, రఘుపతి రెడ్డి, విట్టల్ రెడ్డి, సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బద్దం



మాణిక్య రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన వారందరూ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా

### జూబ్లీహిల్స్ లో చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లో చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మన్సపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులతొ కలసి ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు మహేశ్వరం శివగంగ దేవాలయం కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మంత్రి బాలరాజ్,బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్,మహేశ్వరం మండలం ఎస్టి సిఎల్ అధ్యక్షులు రాజు నాయక్,మాణిక్యమగుడ గ్రామ శాఖ అధ్యక్షులు లోకేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యమగుడ



మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# శక్తి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్డును ప్రారంభించిన వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి

ఎల్బీనగర్,9 ఎల్బీనగర్తన పదవీకాలం పూర్తి అయ్యే లోపు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలసి శక్తి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 10/1 సీసీ రోడ్డుని ముఖ్యఅతిథిగా హాజరైన వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వాటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బనగొని అజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం డి ఖాదర్, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కొత్త కిష్టయ్య ముదిరాజ్, వంగాల రామ్ రెడ్డి, సురగంటి యాదవ రెడ్డి, మహా లింగం నేత, నాయిని రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సరిపల్లి రాజేష్, మద్ది యాదగిరి రెడ్డి, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, పొడిసెట్టి సత్యనారాయణ, పాశం సుభాష్ రెడ్డి, మామిళ్ళ రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, ప్రీతం శ్రీధర్, సంతోష్ రెడ్డి, జింకపల్లి రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, గాదె శ్రీధర్ గుప్తా, మురళి గుప్తా, వెంకటేశ్వర్లు గుప్తా, గుట్టల రాజు, శేఖర్ రెడ్డి, మిరియాల ఆనంద్, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సముద్రాల సంతోష్ గుప్తా, ఎండి సలీం, దాసోజు కృష్ణమాచారి, మహిళా సోదరి మణులు కొత్త వినోదమ్మ, సిహెచ్. నాగలక్ష్మి గుప్త, జాకీర్ హుస్సేన్ ఎండి



పాషా, గంధం శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరసింహ, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి తదితరు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన బోయిని శంకరయ్యకు సరళ మైసమ్మ టెంపుల్ ఆవరణలో ఘన సన్మానం

### సన్మాన వేదికలో పాల్గొన్న వలిగొండ సివిల్ సప్లై కార్మికులు, పలు రాజకీయ నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన బోయిని శంకరయ్య ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శ్రీ శ్రీ సరళ మైసమ్మ దేవాలయ సముదాయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని బోయిని శంకరయ్య కు శాలువాతో సన్మానించిన వలిగొండ సివిల్ సప్లై కార్మికులు, సంస్థాన్ నారాయణపురం పలు రాజకీయ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో కష్టనష్టాలను ఓర్చి, సంస్థకు పేరు తీసుకొచ్చిన



మీరు ఈ విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో వలిగొండ సివిల్ సప్లై కార్మికులు, అధికారులు, భగీరథ ఆత్మగౌరవ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, రాసాల యాదయ్య సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, ఉప్పల శ్రీనివాస్, సామాజికవేత్త ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జక్కడి చంద్రారెడ్డి , బాకారం గణేష్ సాగర్, లోకనాథం, పవన్ రెడ్డి, బాకారపు వెంకటేష్ సాగర్, పాశం కృష్ణ యాదవ్, గునిగంటి రాజు, తదితరులు ఉద్యోగ విరమణ పొందిన బోయిని శంకరయ్య సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



### అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు.....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నల్గొండ నుండి విచ్చేసి కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి కళ్యాణి చంద్రశేఖర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. మూషిక వాహన, జయ జనార్ధన, పుష్పాంజలి, విఘ్నేశ్వర ప్రార్థన, అయిగిరి నందిని, తరిత ఝేమ్, శ్రీమనారాయణ, సతులారా,సీతాకల్యాణ, శ్రీ విఘ్నరాజాం భజే, తిల్లాన, శివ శివ, నారాయణతే, శివతాండవం అంశాలను కళాకారులూ మోక్షిత, మన్యశ్రీ, లక్ష్మి ప్రసన్న, గుణశ్రీ,ఆరాధ్య, వర్ణిక,హంవీక, సహస్ర, మహిమాన్విత, నిలేశా, ఉజ్వల లు ప్రదర్శించి మెప్పించారు.



### జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వికారాబాద్ జిల్లా బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పరిగి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సహప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రముఖ బీసీ నాయకుడు బి.సిబిడ్డ ను ఆశీర్వదించి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొని ఓటర్ల కి విజ్ఞప్తి చేస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, జింకల యాదయ్య యాదవ్, పాండు ముదిరాజ్, అర్.కె సాయన్న ముదిరాజ్, బండి రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ పద్మశాలి బిసి నాయకులు పాల్గొన్నారు...



### బలభీమాంజనేయ స్వామి గుడినీ సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

### ::: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-బాల భీమాంజనేయ దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం, ఆలయ నిర్మాణ పనులను సుంకిరెడ్డి పరిశీలించారు.ఎంతో చరిత్ర కలిగిన తన ఇష్టదైవం బలభీమాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణం చేసే అవకాశం తనకు రావడం భగవంతుడు తనకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని,తనకు ఎంతో ఇష్టమైన స్వామి వారి ఆలయ నిర్మాణం కొన్ని తరాలకు కూడా చెక్కుచెదరని గొప్ప నిర్మాణంగా ఉండాలనే ఉద్దేశంతో రూ.6 కోట్లతో పూర్తి రాతి కట్టడంగా మహాబలిపురం కృష్ణశిలతో నిర్మిస్తున్నానని, దేవాలయాలను పరిరక్షించుకుంటూ,మన సంస్కృతి,సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని,ఎంతో చరిత్ర కల్గిన బలభీమాంజనేయ స్వామి వారికి ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని,చుట్టూ పరిసర గ్రామాల ప్రజలందరూ పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారికి సేవ చేసుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ముకుంద, చెన్నయ్య,చంద్రయ్య, గణేష్,వెంకటయ్య లతో పాటు ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,రఘు, యూసఫ్ బాబా,గణేష్,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,శేఖర్, శ్రీను,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



### రాచకొండ ప్రకృతివనంలో వనభోజనాల సందడి

#### సరళ మైసమ్మ ను దర్శించుకుని రాచకొండ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా రాచకొండ ప్రకృతి అందాలు, ఎత్తైన కొండలు, సెలయేర్లు,జలపాతాలు కనుచూపు మేర వరకు ఉన్న ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి, సరళ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకొని, భక్తులు కుటుంబ సభ్యులతో శనివారం, ఆదివారం వనభోజనాల తో ఈ ప్రాంతం కిటకిటలాడుతు సరళ మైసమ్మ దేవాలయ పరిసర ప్రాంతాలు. హైదరాబాద్ నగరానికి అతి సమీపంలో ఉండడంతో నల్లగొండ, యాదాద్రి జిల్లా లోని భక్తులు భారీ సంఖ్యలో భక్తులు వనభోజనాలు జరుపుకోవడానికి సరళ మైసమ్మ దేవాలయం టెంపుల్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు అని తెలుస్తుంది ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి అనువైన ప్రదేశం రాచకొండ ప్రాంతం

# స్వయం ఉపాధిలో రాణించే యువతకు నా సహకారం చేస్తాను..

### ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 09

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహిందు ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసే క్రమంలో ముందుగా స్థానిక చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత సమావేశం వద్దకు చేరుకున్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసినటువంటి యువత, ఫౌండేషన్ సభ్యులు ఘనంగా ఇ ఎల్ వి భాస్కర్ కు ఘన స్వాగతం పలికి వేదిక మీదకు ఆహ్వానించారు.ఆత్మీయ సమ్మేళన ఉద్దేశించి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజల కోసం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టబోతున్నామని తెలిపారు. యువత తమ కాళ్లపై తము నిలబడే విధంగా స్వయం ఉపాధిలో రాణించేందుకు చేయూతనిస్తానన్నారు. విద్య, వైద్యం ,ఉపాధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని. మరి ముఖ్యంగా వైద్య విషయంలో కూడా పూర్తిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి కి బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధిలో రాణించేందుకు అవసరమైన శిక్షణ మరియు కుట్టు మిషన్ల ద్వారా జీవనోపాధి కల్పించి ఆర్థికంగా వారి కుటుంబాలు బలపడేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని గట్టుప్పల్ మండలంలో గోవుల సంరక్షణ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. పేద ప్రజల ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహాయం నిరంతరం అందిస్తానని అన్నారు. ఇ ఎల్ వి ఫౌండేషన్ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు, యువత, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 96టన్నుల ధాన్యం కొన్నాం



లిజిల్లా సహకార శాఖాధికారి ఎం పత్యానాయక్ మిర్యాలగూడ నవంబర్ 9:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో 300 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 96వేల మెట్రిక్ టన్నుల ధాన్యాం కొనుగోలు చేసినట్టు జిల్లా సహకార శాఖాధికారి(డిసిఓ)ఎం. పత్యానాయక్ మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకొని కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో 17% తేమ ఉంటేనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని వివరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఇంకా మరో 75 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 96వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 158 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యర్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం కొనుగోలు చేయకుండానే అడ్డదారులు ట్రక్ షీట్ జారీ చేయడంపై డిసిఓ విచారణ నిర్వహించారు. పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అడ్డదారులు ట్రక్ షీట్ జారీ చేయడం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకొని కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సేకరించారు. కేంద్రానికి దాన్యం రాకుండానే నేరుగా రైతు కల్లం వద్ద బస్తాలధాన్యం కొనుగోలు చేయకుండా కేంద్రాల్లో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో 17 శాతం తేమ ఉంటేనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని వివరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఇంచార్జి ఏడిఏ డి.సైదానాయక్ ఉన్నారు.

# పాల రైతులకు మదర్ డైరీ నుండి రావలసిన నాలుగు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య




మిర్యాలగూడ నవంబర్ 9:-( వార్త మిర్రర్) రైతులకు మదర్ డైరీ నుండి రావలసిన పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం పిల్లుట్ల సైదులు అధ్యక్షతన మిర్యాలగూడలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలోని వేలాది మంది రైతులకు మదర్ డైరీ నుండి సుమారు 40 కోట్ల రూపాయల పాల బిల్లులు మూడు నెలల నుండి రాకుండా పెండింగ్లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.మదర్ డైరీ పాలకవర్గం అలాగే ఎండి నిర్లక్ష్యం వల్ల 4 నెలల నుండి పాల బిల్లులు రాకపోవడం మూలంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని బిల్లులు ఇప్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాల వలన రాష్ట్రంలోని రైతులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లుకేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన బిజెపి ఎంపీలు ఇద్దరు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెంటనే బిల్లును అమలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు.ఈనెల 11న నల్లగొండలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాపుకు ప్రతినిధులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు దబ్బీకార్ మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావతి రవినాయక్, పిల్లుట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి పెంటమల్ల సుకన్య,సంఘం జిల్లా కమిటీ సభ్యులు రెమిడాల బిక్షం, పులమ్మ, కన్నెకంటి సీతారాములు, రమేష్ బాబు, సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు మల్లు గౌతంరెడ్డి. తిరుపతి రామ్మూర్తి పాల్గొన్నారు

# గుండ్రాంపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

### పూర్వ విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రణాళిక

### ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కల్పనపై చర్చ





నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆదివారం స్థానిక రైతు వేదికలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2015%-%16 విద్యాసంవత్సరం నుండి 2024%-%25 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థుల కోసం ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని గ్రామస్తులు, నాయకులు, యువకులు, పూర్వవిద్యార్థులతో చర్చించి నిర్ణయించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను పూర్తి చేసి, స్వయం ఉపాధి లేదా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలను పొందేలా కృషి చేయడం, ఇందుకోసం ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థుల నెట్వర్క్ ద్వారా సహకారం అందించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్నత చదువులు కొనసాగిస్తున్న విద్యార్థులకు మార్గనిర్దేశనం, చదువు ఆపేసిన పూర్వ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రోత్సహించాలని సమిష్టిగా నిర్ణయించారు. అంతేకాక గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయుడు వెంకట్ రావు, పలువురు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# కలం యోధులకు అభినందన మందారమాల లిసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### ఆర్ టీ ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి

### వి సి ఐ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ

### ఆర్య వైశ్య జర్నలిస్టులకు ఘనంగా సత్కారం






కాప్రా, వార్త మిర్రర్, నవంబర్ 9:పాత్రికేయ వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదని,సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సమాచారహక్కు (ఆర్ టీ ఐ) కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో శనివారం 'కలం యోధులకు అభినందన మందారమాల' పేరిట నిర్వహించిన ఆర్యవైశ్య జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ అయినప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో ఈ వృత్తికి అంకితమై పనిచేస్తున్న జర్నలిస్టులను ఆయన కొనియాడారు. వారి శ్రమను గుర్తిస్తూ బాధ్యతను పెంచే విధంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య జర్నలిస్టులందరినీ ఒక వేదిక పైకి తీసుకొచ్చి ఘనంగా సన్మానించడం అభినందనీయమని ఆయన అన్నారు.ఆర్య వైశ్య జర్నలిస్టులు దేశం కోసం త్యాగం చేసిన మహాత్మాగాంధీ,పొట్టి శ్రీరాములు వారసులుగా సమాజ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.కేవలం వైశ్యులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు తాము సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.సైన్యానికి సైతం విరాళాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.వారి సేవలను గుర్తిస్తూ కలం యోధులకు అభినందన మందారమాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా ఆర్యవైశ్య జర్నలిస్టులు తరలి రావడం పట్ల హర్షం ప్రకటించారు. వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు దోసపాటి వెంకటేశ్వరరావు,సిద్ద సూర్య ప్రకాష్ రావు,బోడ సూర్య ప్రకాష్,గార్లపాటి శ్రీనివాసులు,సుజాత రమేష్ బాబు లు ప్రసంగించారు.సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య,డబ్ల్యు జే ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా జర్నలిస్టులందరికీ వాసవి మీడియారత్న పురస్కారాలను ప్రదానం చేశారు.



## ఉద్యోగ విరమణ పొందిన బోయిని శంకరయ్యని సన్మానించిన - మిత్ర బృందం

### విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి - గొల్లూరి గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బోయిని శంకరయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, వార్త మిర్రర్ నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, హయత్ నగర్ బాలాజీ బైక్ జోన్ అధినేత పవన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం కృష్ణ యాదవ్, లోకనాథం, తదితరులు పాల్గొని బోయిని శంకరయ్య పదవీ విరమణ సన్మానోత్సవములో పాల్గొన్నారు



## ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు అందని వేతనాలు

### లివేతనాల కోసం ఎదురుచూస్తున్న మూడు వేల ఉపాధ్యాయ కుటుంబాలు

మిర్యాలగూడ నవంబర్ 9:-( వార్త మిర్రర్) రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు సమయానికి రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. సమయానికి తమకు జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని గృహ, ఇతర ఇఎమ్ఐలు సకాలంలో చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలను చెల్లించాలని కోరారు. ప్రతినెల సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో రకరకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని బాధపడుతున్నామన్నారు. ఒకపక్క బ్యాంకులకు రుణాలు చెల్లించలేక గృహ, ఇతర అవసరాలకు సమయానికి డబ్బులు అందక మానసిక వేదనకు గురవుతున్నామన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై వివక్షను వీడి ఇప్పటికైనా విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్ధతిలో జీతాలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి చేసే నాయకులను గెలిపిస్తారు.సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా నల్ల పోచమ్మ దేవాలయం, నాగార్జున నగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ పరిసర కాలనీల్లో సబితా ఇంద్రారెడ్డి ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా స్థానిక ప్రజలు, మహిళలు, యువత కారు గుర్తు నినాదాలతో నీరాజనాలు పలికారు.పాదయాత్ర సందర్భంగా మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి జూబ్లీహిల్స్ ప్రజలు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధత గలవారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కారు గుర్తుకు ఓటు వేయండి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచండి మా పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించండిఅని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యుడు లక్ష్మారెడ్డి, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎల్ రమణ నవీన్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 :

పవిత్ర కార్తీక మాసమును పురస్కరించుకొని వనస్థలిపురం కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటో నగర్ జింకల పార్కులో కార్తీక మాస వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వనమహోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై కౌండిన్య కుటుంబ సభ్యులతొ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి లు ధనరాజ్ గౌడ్ అనంత రాజు గౌడ్ కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాసానిసురేష్ గౌడ్ కూరెళ్ల వేములయ్య గౌడ్ రాఖీ గౌడ్ కొత్త మహేష్ గౌడ్ బొంగు వెంకటేష్ గౌడ్ నరేందర్ గౌడ్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు శ్రీనివాస్ గౌడ్ రవీంద్ర బాబు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిలో రాణించే యువతకు నా సహకారం ఉంటుంది

## ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్.

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 09( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలో జైహిందు ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసే క్రమంలో ముందుగా స్థానిక చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత సమావేశం వద్దకు చేరుకున్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసినటువంటి యువత, ఫౌండేషన్ సభ్యులు ఘనంగా ఇ ఎల్ వి భాస్కర్ కు ఘన స్వాగతం పలికి వేదిక మీదకు ఆహ్వానించారు. ఆత్మీయ సమ్మేళన ఉద్దేశించి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజల కోసం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టబోతున్నామని తెలిపారు. యువత తమ కాళ్లపై తము నిలబడే విధంగా స్వయం ఉపాధిలో రాణించేందుకు చేయూతనిస్తానన్నారు. విద్య, వైద్యం ,ఉపాధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని. మరి ముఖ్యంగా వైద్య విషయంలో కూడా పూర్తిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ముఖ్యంగా నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి కి బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధిలో రాణించేందుకు అవసరమైన శిక్షణ మరియు



కుట్టు మిషన్ల ద్వారా జీవనోపాధి కల్పించి ఆర్థికంగా వారి కుటుంబాలు బలపడేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని గట్టుప్పల్ మండలంలో గోవుల సంరక్షణ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. పేద ప్రజల ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహాయం నిరంతరం అందిస్తానని అన్నారు. ఇ ఎల్ వి ఫౌండేషన్ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు, యువత, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్రజెండా రాజ్యమే సమస్యల పరిష్కారానికి మూలం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 9:-( వార్త మిర్రర్) : సమాజంలో సకల మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు ప్రభుత్వాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు బొంగరాల వెంకన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపావిష్కరించి మాట్లాడుతూ బొంగరాల వెంకన్న ఉట్లపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో సిపిఎం నిర్మాణం కోసం అహర్నిశలు పాటు పడ్డారని వారి సేవలను నేటి తరం గుర్తుంచుకొని వారి ఆశయ సాధన కోసం సిపిఎం మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈరోజు పరిపాలిస్తున్న పాలకులు ప్రజా సమస్యలు పరిష్కారంలో మొండి చేయి చూపుతున్నారని వారు ప్రభుత్వ విధానాలను విమర్శించారు. గద్దెనెక్కడానికి ఎన్నికల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వాటిని మరిచిపోయి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వీటన్నిటిని ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ సిపిఎం చేసే పోరాటాలలో భాగస్వాములై ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవీనాయక్, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు నాగ్ హుస్సేన్, కన్నెగంటి రామకృష్ణ, చౌగాని వెంకన్న, జిల్లా నగేష్, బద్దెపాక ఆశీర్వాదం, చిరుమల్ల బిక్షం, వస్కుల సూర్యం, గుండు నాగయ్య, బొంగరాల వెంకన్న, కుమారులు బొంగరాల హరి, విజయ్, కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోతుల సమస్య నుండి గ్రామస్తులను కాపాడాలని

# ఇఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్‌కు వినతి

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్09( వార్త మిర్రర్)సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ యువతతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇ ఎల్ వి భాస్కర్ ని, గ్రామానికి చెందిన బీసీ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు శికిలమెట్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా విద్య, వైద్యం, ఉపాధి అనే అంశం మీద అనేక రోజులుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇ ఎల్ వి ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ చైర్మన్ భాస్కర్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన అనంతరం.. నారాయణపురం మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిల్లలు ,మహిళలు, వికలాంగులు, వృద్ధులు, బయట తిరిగే పరిస్థితులు లేవని, కోతులు గుంపులు గుంపులుగా ఇండ్ల మీదకు చొరబడి గ్రామస్తులపై దాడులు సైతం చేస్తున్న విషయాన్ని వారు వివరించి. ఇ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతులను పట్టించి అటవీ ప్రాంతంలో వదిలివేయాలని గ్రామస్తుల పక్షాన విజ్ఞప్తి చేస్తూ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మీరు మంచి మనసుతో ఇట్టి విజ్ఞప్తిని స్వీకరించి మా గ్రామ ప్రజలను కోతుల బెడద నుంచి కాపాడుతారని విశ్వసిస్తూ మనవి చేయడం జరిగింది. ఇ ఎల్ వి భాస్కర్ సానుకూలంగా స్పందించి ఇట్టి తీవ్రమైన సమస్యను సంబంధిత అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఇ ఎల్ వి బాస్కర్ ఫౌండేషన్ సంయుక్తంగా కోతులను



పట్టించి,వాటిని దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలేసి త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని కోతుల సమస్యలను ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా.ఇ ఎల్.వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లి, కోతుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నందుకు గ్రామస్తులు శికిలమెట్ల వెంకటేశ్వర్ల ను అభినందిస్తూ సోషల్ మీడియాలో ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# మెడిసిన్ సీటు సాధించిన పేద ఇంటి బిడ్డకు

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘంచే సన్మానం, రూ.40వేల సాయం

మిర్యాలగూడ , నవంబర్ 9:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య మార్తమ్మ దంపతుల కుమార్తె సబిత నీట్ పరీక్షలొ ఉత్తమ ర్యాంకు సాధించి సిద్దిపేట ఆర్విఎం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు ఎల్లయ్య మార్తమ్మ కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు చాలా పేద కుటుంబం కావడంతో వారి కుమార్తె సబితకు మెడికల్ కళాశాలలో చేర్పించడానికి ఆర్థిక సహాయం అందించాలని దాతలను కోరడంతో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు వెంటనే అందించి వైద్య విద్యార్థిని సబిత కుటుంబాన్ని సంప్రదించి ఎంబిబిఎస్ కళాశాలలో చేరడానికి కావలసిన ఆర్థిక సహాయం నలభై వేల రూపాయలను అందించారు. సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని సబిత చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ గురుకులాలలో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వైద్య విద్య పూర్తి చేసుకునే వరకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరశేఖర్ మాట్లాడుతూ అన్ని ధనాలకన్నా విద్యాదానం చాలా గొప్పదని వైద్య విద్యలో సీటు సాధించిన సబితకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామ యువత సబితను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు కార్యక్రమంలో



సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్, జర్నలిస్టు షేక్ ఆరిఫ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు వీర శేఖర్, మచ్చా వెంకటేశ్వర్లు, సైదా, హుస్సేన్, పోలీస్ కానిస్టేబుళ్లు ఒగ్గు వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, జేఎల్ఎం రాగ్యానాయక్, ఆర్ఎంపీ వైద్యులు ఓర్సు శ్రీనివాస్ గ్రామ పెద్దలు చిలుక విద్యాసాగర్ సామాజిక కార్యకర్త ఫర్వేజ్ ఎలిమినేటి అంజి రాజు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 9 : 1990-1991 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికల్ లో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నటువంటి బాల్యమిత్రుడు బూరుగుల రాజేందర్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ అకాల మరణం చెందగా, వారి ఎసెస్సీ బాల్య మిత్రులందరు కలసి ర్శుపాయలు 32000/- రాజేంధర్ కుటుంబానికి ఆదివారం రోజున అందజేశారు. అలాగే రాజేందర్ క్షుమరుడు బ్శుర్గుల శ్రీకేశ్ యొక్క పై చదువుల కొరకు కూడా తమవంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా బాల్య మిత్రులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వాసం వెంకటేశం, కొయ్యడి శ్రీనివాస్, బాలగంగాధర్, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి , రాచర్ల చంద్రశేఖర్, సిద్దంశెట్టి శ్రీనివాస్, శివనీతి కిష్టయ్య , సుందరగిరి గంగాధర్, తాటిపాముల రమేష్ , మోర్తాడు బాలయ్య, దొంగ లింగారెడ్డి, సద్ది రఘుపతి రెడ్డి, తోకల రాజేంధర్, సుతారి రాజలింగం, శ్రీ రాముల రవీంధర్, మారుపాక శివరాజం, ద్యావనపెల్లి గణేష్ సల్ల శ్రీను, స్వర్గం వెంకటరమణ, బెజ్జారపు శ్రీను లు పాల్గొన్నారు.





# మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరగబడాలి

## 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి..

## 29,30 తేదీల్లో జిల్లా మహాసభలు.. 29న కార్మిక ప్రదర్శన

నవంబర్ 09 నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : ఈనెల 29 30 తేదీలలో సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు నల్గొండ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా 29న కార్మిక ప్రదర్శన జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం పిలుపునిచ్చారు ఆదివారం నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు సందర్భంగా 29న జరిగే కార్మిక ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్అవుట రవీందర్, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేశు మారయ్య, కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, కోశాధికారి మేడబోయిన వీరబాబు, కృష్ణయ్య, వీరయ్య, చంద్రయ్య, అశోక్, నాగరాజు, శంకర్, వెంకన్న ,సతీష్, పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 09 : చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఇటికాల ఉపేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సాగు చేసిన పత్తి పంట చేతికి రాక అకాల వర్షాల వల్ల పాడైపోవడంతో అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురై బలవన్మరణం చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసాగా 1,00000/- లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ ఇటికాల ఉపేందర్ రెడ్డి కుటుంబానికి



ఇకముందు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మరియు పిల్లల చదువులకు సహకరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 9

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాల 2002- 2003 పదవ తరగతి విద్యార్థులు 22 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం, ఉపాధ్యాయ బృందం కట్కాము భూమేశ్వర్, పొన్నం రమేష్, కుందారపు శ్రీనివాస్, రవికుమార్, రమేష్, మహేష్, రాజ్ కుమార్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మీరు ఇంట్లో డబ్బు దాచుకుంటే..

## వేరే చోట మీ డబ్బు పోతుంది! అది ఎలాగంటే..?

మహిళలు తమ సంపాదనను ఇంట్లో దాచుకోకుండా, పెట్టుబడి పెట్టడం ద్వారా ఆర్థికంగా స్వతంత్రులుగా మారవచ్చు. సుకన్య సమృద్ధి యోజన, మహిళా సమ్మాన్ పొదుపు పథకం వంటి ప్రభుత్వ పథకాలు మంచి వడ్డీతో పాటు పన్ను ప్రయోజనాలను అందిస్తాయి. సీనియర్ మహిళలకు %ఖీణ%లు కూడా లాభదాయకం. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా మారుతున్నారు. కానీ ఇప్పటికీ వారిలో చాలామంది తమ సంపాదనను లేదా ఇంటి డబ్బును ఒక పెట్టెలో దాచుకుంటారు. ఈ డబ్బు కష్ట సమయాల్లో బయటకు వస్తుంది. ఒక వేళ మీరు కూడా అలానే ఇంట్లో డబ్బు దాచుకుంటూ ఉంటే.. వేరే చోట మీకు రావాల్సిన డబ్బు మీరు నష్టపోతున్నట్లే. ఇంట్లో దాచుకునే డబ్బును వేరే చోటు పెట్టుబడి పెడితే.. దానిపై వడ్డీ వస్తుంది. అలా ఇన్వెస్ట్ చేయకుండా ఇంట్లోనే పెట్టుకునే.. మీకు రావాల్సిన డబ్బులు నష్టపోతున్నట్లే కదా. మరి ఎక్కడ పెట్టుబడి పెడితే మీ డబ్బు పెరుగుతుందో ఇప్పుడు చూద్దాం.. మహిళల కోసం చాలా మంచి పెట్టుబడి పథకాలు ఉన్నాయి. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టడం వల్ల వారి డబ్బు పెరుగుతుంది. వారు మంచి రాబడిని కూడా పొందుతారు. ఈ పథకాలపై మహిళలు పన్ను ప్రయోజనాలను కూడా పొందుతారు.సుకన్య సమృద్ధి యోజనబాలికల విద్య, వివాహం, భవిష్యత్తును భద్రపరచడానికి ఈ పథకం ప్రారంభించబడింది. ఈ పథకం 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం. ఈ పథకం కింద వారి పేరుతో ఒక ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కింద, మహిళలకు సంవత్సరానికి 8.2 శాతం వడ్డీ లభిస్తుంది.